అధికారుల పర్యవేక్షణలో

ఏకలవ్య పాఠశాల నిర్మాణం

భారీగా పోలీసుల మోహరింపు

గూడూరు, జూలై 8 : మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన సముదాయ నిర్మాణ పనులు సోమవారం అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో చేపట్టారు. టెండర్ ద్వారా నిర్మాణ పనులను పొందిన కాంట్రాక్టర్ ఈఎంఆర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన భవన సముదాయానికి 10 నెలల క్రితం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. అయితే, ఈ పాఠశాలకు సంబంధించిన భూమి వ్యవసాయ సాగులో ఉందని, తాము 50 ఏండ్లుగా భూమిని సాగు చేసుకుంటున్నామని ఈ ప్రాంత రైతులు భూమి ఇవ్వడానికి నిరాకరించారు. అప్పటి ప్రభుత్వం భూమికి బదులుగా భూమి మరోచోట ఇస్తామని హామీ ఇవ్వడంతోపాటు ఓ ప్రాంతంలో భూమిని చూపినా రైతులకు నచ్చక శంకుస్థాపన పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం వారు తమ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. పాఠశాల పనులు ప్రారంభించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో సదరు రైతుల్లో కొంతమందిని బైండోవర్ చేసి, సోమవారం పనులు ప్రారంభించారు. డీఎస్పీ తిరుపతి రావు, ఆర్సీవో రాజ్యలక్ష్మి, తహసీల్దార్ శ్వేత, సీఐ బాబురావు, ఎస్సైలు నగేశ్, దిలీప్, ఆర్ఐ కోమల, పోలీస్ బందోబస్తు నడుమ పనులను ప్రారంభించారు.

ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

నైనాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

నెల్లికుదురు, జూలై 8 : నైనాల గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. నైనాల గ్రామానికి చెందిన ఆకుల యాకసాయిలు తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్న స్వాగత తోరణ పనులకు సోమవారం ఎమ్మెల్యే భూమి పూజ చేసి మాట్లాడారు. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, డీసీసీ అధ్యక్షుడు బాలాజీనాయక్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రాజేశ్ పాల్గొన్నారు.

నైనాలలో స్వాగత తోరణ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

లీకేజీ పైపులైన్‌కు మరమ్మతు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

బయ్యారం, జూలై 8 : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం వద్ద మిషన్ భగీరథ లీకేజీ పైపులైన్లకు సోమవారం అధికారులు మరమ్మతు చేయించారు. పైపులైన్ల లీకేజీ కారణంగా భగీరథ నీరు వృథాగా పోతుండడంపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'వృథాగా పోతున్న భగీరథ నీరు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన సెక్రటరీ శ్రీధర్ మరమ్మతు పనులు చేయించి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకున్నారు.

పైపులైన్ లీకేజీలకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికెట్స్ పోయినవి

★కరుణాకర్ పెద్ది, S/o. దివంగత వెంకటయ్య, వ: 47 సం.లు, మొత్కులగూడెం (V), జమ్మికుంట (M), కరీంనగర్ (D), ఆనుసేను తేది: 9-6-2024, ఆదివారం రోజు ఉ. 11:00 గం.లకు కాజీపేట్ నుండి హనుమకొండ బస్టాండ్‌కి ఆటోలో వెళుతున్న క్రమంలో నా బ్యాగులో ఉన్న నా యొక్క పోస్టు గ్రాడ్యుయేట్‌కి సంబంధించిన TC and Bonafide సర్టిఫికెట్స్ మిస్ అయ్యాయి. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నెం. 8886611112 కి కాల్ చేయండి.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

సీసీ కెమెరాలో రికార్డయిన బైక్‌ను దొంగిలించిన వ్యక్తి

పట్టపగలే బైక్ చోరీ

కొత్తగూడ : పట్టపగలే ద్విచక్రవాహనం చోరీకి గురైన ఘటన కొత్తగూడ మండలకేంద్రంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలకేంద్రంలోని నాగేంద్ర ఫర్టిలైజర్ షాపులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న మహేశ్ బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. మండలంలో ట్రాన్స్‌ఫార్మర్లు, బైక్‌లు తరచూ చోరీకి గురవుతుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

బదిలీలు సహజం

పెద్దవంగర, జూలై 8 :అంకితభావం తో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ఎంఎన్‌వో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలో పదోన్నతులు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ మృతి

డోర్నకల్, జూలై 8 : డోర్నకల్ మాజీ ఎంపీపీ సామినేని బాబూరావు సోమవారం తీవ్ర అస్వస్థతతో ఖమ్మంలో మృతి చెందారు. 1999-2004 వరకు ఎంపీపీగా పనిచేశారు. అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మాజీ ఎంపీపీ మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మహబూబాబాద్ రూరల్: ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

కొత్తగూడ : గిరిజన దర్బార్‌లో వినతిపత్రాలు అందజేస్తున్న ప్రజలు

ప్రజావాణికి 73 దరఖాస్తులు

- సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, జూలై 8 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన పలు మండలాల నుంచి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు అందించిన వినతులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖకు 50, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు10, విద్యుత్ శాఖకు రెండు, మున్సిపల్ 08, పోలీస్ రెండు, వైద్యఆరోగ్య శాఖకు ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, సీపీవో సుబ్బారావు, జిల్లా వైద్యాధికారి కళావతి, డీఈవో రామారావు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌కు వినతుల వెల్లువ

కొత్తగూడ, జూలై 8 : మండల కేంద్రంలోని రైతువేదిక లో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించగా, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన పలువురు గిరిజనులు త మ సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ పీవో చిత్ర మి శ్రాకు వినతిపత్రాలు అందజేశారు. ఫారెస్టు, రెవెన్యూ, జా యింట్ సర్వేలు, పట్టా బుక్కులు, ఆర్వోఎఫ్ఆర్, గురుకులాలోని సీట్లు, సీసీరోడ్లు, నీటి సమస్యలపై పలువురు విన తి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీడీ ఎర్రయ్య, స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతికుమార్, డివిజనల్ మేనేజర్ డీసీసీ ప్రతాప్‌రెడ్డి, చందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చందర్, తహసీల్దార్ రమాదేవి, పీసా కో ఆర్డినేటర్ ప్రభాకర్, జియాలజిస్టు కిశోర్, మండల పంచాయతీ అధికారి పద్మ, వ్యవసాయాధికారి ఉదయ్ పాల్గొన్నారు.

తొర్రూరు హైస్కూల్‌లో సౌకర్యాల కరువు

ఇబ్బందిపడుతున్న విద్యార్థులు

తొర్రూరు, జూలై 8: తొర్రూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేశ్‌బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు గుగులోత్ అరుణ్‌కుమార్ తెలిపారు. వీరంతా సోమవారం పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానొస్తే పాఠశాల పాఠశాల మినీ చెరువును తలపిస్తున్నదని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సుమారు 700 మంది విద్యార్థులు చదువుతుండగా కేవలం రెండు మూత్రశాలలు మాత్రమే ఉన్నాయన్నారు. మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం అందడంలేదన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గణేశ్, తరుణ్, రాజకుమార్ పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

డోర్నకల్, జూలై 8 : పదోన్నతులు పొంది డోర్నకల్ మండలంతోపాటు వివిధ మండలాలకు వెళ్లిన 18మంది ఉపాధ్యాయులను సోమవారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) డోర్నకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సన్మానించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు మాట్లాడుతూ... పాలకులు ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఉపాధ్యాయుల తరపున పోరాటం చేస్తున్న సంఘం యూటీఎఫ్ మాత్రమేనన్నారు. పదోన్నతి పొందిన ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, జి ల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు ఉష శ్రీ, జీసీడీవో విజయకుమారి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి, వెంకటప్పయ్య, శ్రీను, నిజామియా, లక్ష్మీప్రసాద్, సాత్విక్, అమీన్, విశిష్ట పాల్గొన్నారు.

డోర్నకల్ : సన్మానం పొందిన ఉపాధ్యాయులతో యూటీఎఫ్ ప్రతినిధులు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

బయ్యారం, జూలై 8: చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పెంకుతండాకు చెందిన మాలోత్ వెంకన్న (36)కు ఇంటి పంపకాల విషయంలో రెండు రోజుల క్రితం తమ్ముడితో వివా దం జరిగింది. దీంతో మనస్తాపం చెందిన వెంకన్న ఆదివారం పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. భార్య లక్ష్మి ఫర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అవార్డును స్వీకరిస్తున్న బోడ ఎల్లయ్య

ఎల్లయ్యకు మాదిగ ఉద్యమ వీరుడు అవార్డు

గూడూరు, జూలై 8 : మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకుడు బోడ ఎల్లయ్యకు 'మాదిగ ఉద్యమ వీరుడు' అవార్డు, మెమెంటోను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడ పాపయ్య ఆదివా రం సాయంత్రం ప్రదానం చేశారు.. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతి కళామందిర్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నమిలి సాంబయ్య. నాయకులు చప్పట్ల రాములు, రవివర్మ, మల్లయ్య, యాకయ్య, రణదేవ్, యశ్వంత్, గణేశ్, సాయిరాం పాల్గొన్నారు.

తొర్రూరులోని కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులపై దాడులు హేయం

తొర్రూరు, జులై 8: ఇటీవల వరంగల్‌లో న్యాయవాది వినయ్‌కుమార్, భద్రాచలంలో అడ్వకేట్ కృష్ణప్రసాద్‌పై పోలీసులు దాడి చేయడం హేయనీయమని తొర్రూరు బార్ అసోసియేషన్ బాధ్యులు అన్నారు. సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కలువకొలను ప్రవీణ్‌రాజు, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, ఉపాధ్యక్షుడు అలువాల శ్రీశైలం, ట్రెజరర్ సైదులు, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ నాగరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా బెల్లయ్యనాయక్

మహబూబాబాద్ రూరల్, జూలై 8 : లంబాడా హక్కుల పోరాట సమితి ఉద్యమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజావత్ బెల్లయ్యనాయక్‌ను రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా సోమవారం ప్రభుత్వం నియమించింది. అనేక సంవత్సరాలుగా 'మా తండాల్లో, మా రాజ్యం, గిరిజన హక్కులు, వారి సమస్యలపై' నిరంతరం పోరాటం చేసిన బెల్లయ్యనాయక్‌కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు స్థానిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మేధావులు, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు బెల్లయ్యనాయక్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

తేజావత్ బెల్లయ్యనాయక్

అంతరాయం లేకుండా కరెంటు అందించాలి

నెల్లికుదురు, జూలై 8 : వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సదర్‌లాల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఆయన సందర్శించారు. నల్లగుట్ట తండాలో జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడారు. వినియోగదారులకు నిరంతర కరెంటు సరఫరా చేయాలన్నారు. నల్లగుట్ట తండాలో విద్యుత్ అభివృద్ధి పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రజావాణి యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నరేశ్, డీఈ మధుసూదన్, హర్జి, నెల్లికుదురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడుతాం

ప్రజాప్రతినిధులుగా లేకున్నా సేవ చేస్తాం : మాజీ ఎంపీపీ

నెల్లికుదురు, జూలై 8 : ప్రజాప్రతినిధులుగా లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటూ పాఠశాల అభివృద్ధికిపాటు పడుతామని మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మాజీ సర్పంచ్ ఎలిశాల లక్ష్మీ అన్నారు. మేచరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న ప్రీ ప్రైమరి విద్యార్థులకు సోమవారం సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో పంపిణీ చేసిన పలకలపై విద్యార్థులతో ఓనమాలు దిదిచారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంగతాయి, తాజా మాజీ ఎంపీపీ, సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సంపత్‌రావు, చైర్‌పర్సన్లు కవిత, సుల్తానా, ఉపాధ్యాయులు శశికుమార్, చాం ద్, స్వామి, కరుణాకర్, జనిత, హరిసింగ్, రాజు, శపిక్, రమేశ్, స్వప్న, రజిత పాల్గొన్నారు.

ఉత్తమ బాలలుగా ఎదగాలి

తొర్రూరు, జూలై 8: చదువు కోసం తొలి అడుగు వేస్తున్న పాఠశాలలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించే సంకల్పంతో వందేమాతరం ఫౌండేషన్ బాసరలో ప్రత్యేక పూజలు చేసిన పలకలను పంపిణీ చేస్తున్నదని సంస్థ డైరెక్టర్ టీ రవీంద్ర తెలిపారు. తొర్రూరులోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో నోడల్ అధికారి బుచ్చయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజయ, హెచ్ఎం రాజసుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్ర, బుచ్చయ్య

విద్యార్థులు కష్టపడి చదవాలి

డీఈవో రామారావు

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం, జూలై 8 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. సోమవారం ఆయన మహబూబాబాద్ పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసముద్రం మండలంలోని కేజీవీబీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..పదో తరగతి విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గతేడాది అనంతారం ఆదర్శ పాఠశాల వందశాతం ఉత్తీర్ణతను సాధించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులన అభినందించారు. వారికి కలెక్టర్, ఎమ్మెల్యేలతో త్వరలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతారం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ అమరావతి, ఉపాధ్యాయ బృందం, కేసముద్రంలో జీఈసీవో విజయకుమారి, ఎంఈవో శ్రీదేవి,ఏఎంవో అజాద్ పాల్గొన్నారు.



కేసముద్రం: విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రామరావు

జీవనభృతిని కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 8 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే జీవనభృతి అందజేయాలని ప్రగతిశీల అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో 14కోట్లమంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని, వీరికి సరైన కూలీ లభించక అర్ధాకలితోనే జీవిస్తున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని తీసుకొచ్చి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రోజు కూలీ రూ.600వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 50సంవత్సరాలు దాటిన వారికి గర్తింపు కార్డులు అందజేసి పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మగాని సత్యం, వీరన్న, కొమురయ్య, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

గొర్రెల స్కీమ్‌ను కొనసాగించాలి

గూడూరు, జూలై 8 : గొర్రెల పంపిణీ పథకాన్ని కాం గ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు నూకల సురేందర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గూడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా మొదటి విడుతలో గొర్రెలు పంపిణీ చేసిందని, రెండో విడుత కోసం మండలంలో 128 మంది రూ.43,750 చొప్పున డీడీలు తీసి ప్రభుత్వానికి చెల్లించినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గొర్రెలను పంపిణీ చేయాలని, లేకపోతే ఒక్కో డీడీకి రూ.లక్ష చొప్పున చెల్లించాలన్నారు.లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

చిన్నకిష్టాపురం కార్యదర్శిని తొలగించాలి

గార్ల, జూలై8 : చిన్నకిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని ఎంపీవో రజినికి సోమవారం న్యూడెమోక్రసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు విషజ్వరాలు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు సక్రు, మాన్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం

కేసముద్రం, జూలై 8: మండలంలోని సబ్‌స్టేషన్ తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ హెచ్ఆర్‌డీ నరేశ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..పిల్లలు పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రతి రోజూ కాచి చల్లార్చిన నీటి తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ భద్రు, ఉపాధ్యాయులు రజిత, ఆశ వర్కర్ శిరీష పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ఇనుగుర్తి, జూలై 8 : అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సై శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత ఎస్సై శ్రీనివాస్ మృతికి కారకులైన సీఐ, కానిస్టేబుల్స్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ఎక్స్‌గ్రేషియో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గండు నాగన్న, బేతమల్ల మనోజ్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

క్షయ పరీక్షలు చేయించుకోవాలి

గూడూరు, జూలై 8 : తరచూ దగ్గుతో జ్వరం బారిన పడేవారు క్షయ పరీక్ష చేయించుకోవాలని అయోధ్యపురం పీహెచ్‌సీ వైద్యురాలు యమున తెలిపారు. సోమవారం మండలంలోని గూడూరు, కారంపొడి తండాలో తెమడ పరీక్షల క్యాంపు నిర్వహించారు. గూడూరులో 25 మందికి, కారంపోడి తండాలో 49 మందికి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోమల, లోక్యానాయక్, గణేశ్, హేమలత, అరుణమ్మ, రఘు, సర్దార్, రఘు, లాలు, ప్రవంతి, భవాని, సత్యవతి పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ అందించాలి

గార్ల, జూలై 8: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యాస్ సబ్సిడీ పథకాన్ని తెల్ల రేషన్‌కార్డు ఉన్న లబ్ధిదారులందరికీ అందజేయాలని సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. దరఖాస్తుల్లో తప్పిదాల వల్ల కొంతమందికి గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్ భూక్యా హరినాయక్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, రామకృష్ణ, వీరన్న పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

నర్సింహులపేట, జూలై 8: ప్రతి ఇంటిరీ పండ్లు, పూల మొక్కలు అందిస్తామని ఎంపీడీవో శ్రీను తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 43,030 పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. రోడ్లు, చెరువులె, కాల్వల గట్లపై 81,400 మొక్కలు ఈ నెలలో నాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సోంలాల్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జీపీ రికార్డుల పరిశీలన

దంతాలపల్లి, జూలై 8 : మండలంలోని నిధానపురం, ఆగపేట గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను సోమవారం ఎంపీడీవో వివేక్‌రాం పరిశీలించారు. మొదట ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, జీపీ లావాద